మురుగు ఇలా.. ఇళ్లలోకి వెళ్లేదెలా.?



కుభీర్: మండలకేంద్రంలో దొంతుల లింగన్న, దొంతుల గంగాధర్ ఇళ్ల ఎదుట మురుగుకాల్వ నిండిపోవడంతో రాకపోకలకు ఆయా కుటుంబాల సభ్యులు ఇబ్బంది పడుతున్నారు. పూడిక తీసి కాల్వ పక్కనే పడేసిన చెత్త తిరిగి డ్రెయినేజీలోకే చేరుతోంది. దీంతో దుర్గంధం వెదజల్లడంతోపాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు కాల్వలను శుభ్రం చేయించాలని ప్రజలు వేడుకుంటున్నారు.



ఎండిన చెట్టును తొలగించరూ

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ఎదుట ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఓ చెట్టు ఎండిపోయింది. ఎప్పుడు విరిగి పడిపోతుందోనని ప్రయాణికులు, హాస్టల్ విద్యార్థులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే ఎండిపోయిన చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

బడికెళ్లాలంటే.. ఎండలో నడవాల్సిందే

భైంసా మండలంలోని పాంగ్రిలో జెడ్పీ ఉన్నత పాఠశాల లేకపోవడంతో ఆ ఊరి విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల దూరంలోని చుచుంద్ హైస్కూల్‌కు నడుచుకుంటూ వెళ్లి చదువుతున్నారు. ఆ గ్రామానికి ఆర్టీసీ బస్సు లేకపోవడంతో ఏదైనా ప్రైవేటు వాహనం వస్తే ఎక్కుతారు.. లేకుంటే కాలినడకే దిక్కు. పాఠశాలకు వెళ్లి తిరిగి మండే ఎండలో నడుచుకుంటూ పాంగ్రిలోని తమ ఇళ్లకు వెళ్తున్న విద్యార్థుల దృశ్యమిది. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



పచ్చందనమే.. పచ్చదనమే



లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్–రాచాపూర్ గ్రామాల మధ్య చెరువు కింద సాగు చేసిన వరిపొలాలు ఆహ్లాదం పంచుతున్నాయి. కనుచూపు మేర భూమికి పచ్చని రంగేసినట్లు చూపరులను ఆకట్టుకుంటోంది. పలువురు ఈ పొలాల వద్దకు వచ్చి సెల్ఫీలు తీసుకుంటూ ప్రకృతి ఒడిలో సేదతీరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



కుంటాలలో ధర్నా చేస్తున్న ఆశాకార్యకర్తలు



ఖానాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద..



మామడలో వినతిపత్రం ఇస్తున్న ఆశాకార్యకర్తలు



భైంసాలో నిరసన తెలుపుతున్న ఆశాకార్యకర్తలు

భైంసాటౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు మంగళవారం పట్టణంలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నెలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వీరి నిరసనకు జనసేన నాయకుడు మహేశ్ మద్దతు తెలిపారు. ఆశావర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు మౌనిక, ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు తహసీల్దార్ కమల్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్సై భాస్కరాచారి వారికి నచ్చజెప్పడంతో విరమించారు. ఇంద్రమాల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆశవర్కర్లు చేపట్టిన నిరసనకు బీజేపీ మండలాధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య మద్దతు తెలిపారు. అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, పోశెట్టి, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్ ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహానికి ఆశవర్కర్లు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఆశాకార్యకర్తలు తలపెట్టిన చలో హైదరాబాద్‌ను భగ్నం చేసేందుకు పోలీసులు అరెస్టులు చేశారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్ పేర్కొన్నారు. ఆశకార్యకర్తలపై లాఠీచార్జీ ఖండిస్తున్నావన్నారు. గంగామణి, రజిత, త్రివేణి, వినోద, మమత, లక్ష్మి ఉన్నారు.

సారంగాపూర్: మండలంలోని ఆశకార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సునీత, లక్ష్మి, రమ, కవిత, అన్నపూర్ణ, విజయ ఉన్నారు.

మామడ: మండలకేంద్రంలో ఆశకార్యకర్తలు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి మానవహారం చేశారు. ఆశకార్యకర్తల అరెస్ట్ సరికాదని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత పేర్కొన్నారు. సువర్ణ, వరలక్ష్మి, సునీత, శోభారాణి, అనిత, లక్ష్మి, పద్మ, శారద, కవిత, ప్రమీల, పాల్గొన్నారు.

లోకేశ్వరం: తమ సమస్యలు పరిష్కరించాలని ఆశకార్యకర్తల సంఘం మండలాధ్యక్షురాలు ఆనందకుమారి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో భగత్‌సింగ్ విగ్రహానికి వినతిపత్రం అందించి ధర్నా నిర్వహించారు. శారద, గంగా మణి, మ మ త, రాణి, కమల, స్వప్న, కల్యాణి, అనురాధ ఉన్నారు.

'నవోదయ'కు విద్యాకుసుమాల ఎంపిక

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి, గోడలపంపు గ్రామానికి చెందిన రైతు సింగం లక్ష్మీపతిగౌడ్ కుమారుడు హనీత్‌గౌడ్ జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగమొగిలి తెలిపారు. జనవరి 18న నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. రెండేళ్ల కిందట హనిత్ సోదరుడు సైతం నవోదయలో సీటు సాధించాడు.

కుభీర్: మండలకేంద్రంలోని ప్రగతి పాఠశాల విద్యార్థి ఆడె.కరణ్ ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, కరస్పాండెంట్ గంగాశేఖర్, డైరెక్టర్ పి.గంగాధర్ అభినందించారు.

తొమ్మిది మంది..

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన శ్రీ గాయత్రి నవోదయ, గురుకుల కోచింగ్ సెంటర్ విద్యార్థులు జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటి తొమ్మిది సీట్లు సాధించారు. సీట్లు సాధించిన వారిలో శృతి, శ్రీనిధి, అంబేద్కర్, హర్షిత్, తరుణ్, అర్జున్, కార్తికేయ, గౌతంకృష్ణ, ఉదయ్‌రాజ్, పృథ్వీరాజ్ ఉన్నారు. వీరిని ప్రిన్సిపాల్ గణేశ్, కరస్పాండెంట్ కాల్వ రఘు, గజేందర్, వెంకటేశ్ అభినందించారు.

ముందస్తుగా వీవోఏల అరెస్టు



లక్ష్మణచాంద: అరెస్టయిన వీవోఏలతో పోలీసులు

లక్ష్మణచాంద: తమ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే సమాచారంతో మండలంలోని వివిధ గ్రామాల వీవోఏలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధనకు హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమైన తమను అరెస్టు చేయడం సరికాదన్నారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించి నెలకు రూ.26వేల జీతం, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఇందులో వీవోఏలు గంగాధర్, నవీన్, మమత, అంజలి, రజిత, కవిత, రవి తదితరులు పాల్గొన్నారు.

సోన్: తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీని ముట్టడిస్తారనే సమాచారంతో మండలకేంద్రంలోని ఐకేపీ సిబ్బందిని మంగళవారం తెల్లవారుజామున అరెస్టు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఇందులో ఐకేపీ సిబ్బంది, పోలీసులు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: ఐకేపీలో విధులు నిర్వర్తించే వీవోఏలు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేశారు. ఆయా గ్రామాల్లో తమ నివాసాల్లో అరెస్టయిన వారిలో బాదావత్ రవీందర్, గొండ లావణ్య తదితరులున్నారు.

'ఒకే దేశం- ఒకే ఎన్నిక'తో దేశాభివృద్ధి



కుభీర్‌లో మాట్లాడుతున్నఅశోక్



సోన్‌లో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శ్రావణ్

లక్ష్మణచాంద: జమిలీ ఎన్నికలతో దేశాభివృద్ధికి బాటలు పడతాయని నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మణచాందలో ఒకే దేశం–ఒకే ఎన్నిక అనే అంశంపై ఆయన మాట్లాడారు. బీజేపీ మండలాధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, కన్వీనర్ చంద్రమోహన్‌రెడ్డి, కో కన్వీనర్ రమణగౌడ్, అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, రాంరెడ్డి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మామడ: దేశాభివృద్ధి కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక ఆవశ్యకమని బీజేపీ నాయకుడు సత్యనారాయణగౌడ్ అన్నారు. మామడ కార్యశాలలో మాట్లాడారు. ఆ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి అయ్యన్నగారి భూమయ్య, మండల కన్వీనర్ రంజిత్‌కుమార్, రాజారెడ్డి, పవన్, చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

కుభీర్: మండలకేంద్రంలో ఒకే దేశం– ఒకే ఎన్నికపై కార్యశాల నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశెట్టి అశోక్ మాట్లాడుతూ దేశంలో ఏక కాలంలో ఎన్నికలు నిర్వహిస్తే కలిగే లాభాలను వివరించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు నగరం నారాయణ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎ.దత్తాత్రి, పండిత్ జాదవ్, బి.మల్లేశ్, ఉప్పు వెంకటస్వామి, శంకర్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఒకే దేశం– ఒకే ఎన్నికపై కార్యశాల నిర్వహించారు. బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, మండలాధ్యక్షుడు నరేందర్, రాజేందర్, ప్రవీణ్ పటేల్, పల్లపు రాజు, హన్మాండ్లు, శ్రీకాంత్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

సోన్: ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే పాలనపై మరింత దృష్టి సారించవచ్చని బీజేపీ జిల్లా కార్యదర్శి కొరిపల్లి శ్రావణ్ రెడ్డి అన్నారు. సోన్‌లో వన్ నేషన్ – వన్ ఎలక్షన్‌పై ఆయన మాట్లాడారు. బీజేపీ మండలాధ్యక్షుడు మార గంగారెడ్డి, జక్కు రాజేశ్వర్, రాచకొండ సాగర్, నవీన్, గణేశ్, నరేశ్, నరసయ్య, నవీన్, పోశెట్టి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: ఒకే దేశం ఒకే ఎన్నికతో అవినీతి తగ్గి ఆదర్శవంతమైన సమాజాభివృద్ధి జరుగుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు నరేశ్ అన్నారు. మండల కేంద్రంలోని కరుణాకర్‌రెడ్డి ఫంక్షన్‌హాలులో ఒకే దేశం ఒకే ఎన్నికపై కార్యశాల నిర్వహించారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌లాల్, వన్‌నేషన్, వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ కరుణసాగర్‌రెడ్డి, గంగారెడ్డి, రాజేశ్వర్, ముత్యంరెడ్డి, ఎల్లన్న ఉన్నారు.

దిలావర్‌పూర్: మండలకేంద్రంలో ఒకే దేశం–ఒకే ఎన్నికపై మండలంలోని నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో బీజేపీ నాయకుడు రావుల రాంనాథ్ పాల్గొని మాట్లాడారు. ఒకే దేశం –ఒకే ఎన్నిక కన్వీనర్ అచ్యుత్‌రావు, బీజేపీ మండలాధ్యక్షుడు నర్సారెడ్డి, జంగం వీరేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తానూరు: మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో ఒకే దేశం– ఒకే ఎన్నికపై బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కో కన్వీనర్ చిన్నారెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌రెడ్డి, మారుతి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'ఖానాపూర్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి'

ఖానాపూర్: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు మంత్రి పదవి ఇవ్వాలని మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణలో గిరిజన ఎమ్మెల్యే బొజ్జుకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోశ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌పాషా, జన్నారపు శంకర్, పరిమి సురేశ్, సలీంఖాన్ తదితరులున్నారు.

క్లుప్తంగా

తహసీల్దార్‌గా అహ్మద్‌ఖాన్



దిలావర్‌పూర్: దిలావర్‌పూర్ తహసీల్దార్‌గా ఎజాజ్ ఆహ్మద్‌ఖాన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన స్వాతి కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లగా కుంటాల తహసీల్దార్‌గా పని చేసే ఎజాజ్ అహ్మద్ ఖాన్ బదిలీపై వచ్చి దిలావర్‌పూర్ వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. జంగం వీరేశ్‌కుమార్, అచ్యుత్‌రావు, పోల పద్మ విక్రమ్, బీజేపీ నాయకులు శైలేశ్వర్, నర్సారెడ్డి, భోజారాం, రాంరెడ్డి, హరీశ్ సన్మానించారు.

సిబ్బందికి వైద్యపరీక్షలు

కడెం: మండలంలోని ఉడుంపూర్ అటవీరేంజ్ కార్యాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఫిజిషియన్ బి.సాయికేతన్‌రెడ్డి, ఫిజియోథెరపిస్టు జె.నాగరాజు అటవీ అధికారులు, సిబ్బందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎఫ్ఆర్వో అనిత, డీఆర్వోలు ప్రకాశ్, చంద్రమౌళి, సిబ్బంది తదితరులున్నారు.

ప్రింటర్ విరాళం

భైంసారూరల్: కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామానికి చెందిన జాదవ్ బలవంత్‌రావు రసాయనిక శాస్త్రవేత్తగా అమెరికాలో స్థిరపడ్డాడు. మంగళవారం తన కూతురు జాదవ్ శ్రీప్రజ్వల పుట్టినరోజు సందర్భంగా మండలంలోని మాంజ్రి ప్రాథమిక పాఠశాలకు రూ.20వేల విలువైన ప్రింటర్‌ను విరాళంగా అందించారు. ఆయన కుటుంబ సభ్యులు పాఠశాలలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్, మాధవ్‌రావుపటేల్, రాంపటేల్, ఉపాధ్యాయులు సాగర్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

తానూరు: మండలకేంద్రంలోని భవిత విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. వైద్యుడు శ్రీనివాస్ 24 మంది చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ప్రతి మంగళవారం వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఈఆర్‌టీ భూమన్న, రాము ఉన్నారు.


శతాధిక వృద్ధురాలికి సన్మానం



వృద్ధురాలిని సన్మానిస్తున్న పెన్షనర్లు

నిర్మల్‌చైన్‌గేట్: వందేళ్ల రెండు నెలలు పూర్తి చేసుకున్న పట్టణంలోని రామారావు బాగ్‌కు చెందిన ఫ్యామిలీ పెన్షనర్ శ్రీమతి భగీరథ బాయిని మంగళవారం ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, సంఘ బాధ్యులు ఆమె నివాసానికి వెళ్లి పూలమాల, చీర సారెతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. లింగన్న మాట్లాడుతూ రాష్ట్రంలో శతాధిక వృద్ధులైన పెన్షనర్లు 23 మంది ఉన్నట్లు పేర్కొన్నారు.

అవగాహన ర్యాలీ



ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మొక్కలు నాటడం' 'నీటి సంరక్షణ' అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ తీసి మొక్కలు, నీటితో కలిగే ప్రయోజనాలను వివరించారు. హెచ్ఎం రాజు నాయక్, ఉపాధ్యాయులు రమేశ్‌గౌడ్, అనిల్, సురేశ్‌బాబు, వినోద్‌కుమార్, నారాయణ అశోక్ ఉన్నారు.

పేకాడుతున్న వారిపై కేసు

ఖానాపూర్: పట్టణంలోని సుభాశ్‌నగర్ కాలనీ మార్కెట్ యార్డు వెనుక మంగళవారం పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకుని కేసు నమోదు చేశామని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. పక్కా సమాచారంతో బ్లూకోట్ సిబ్బంది నర్సవ్వ, నర్మద పేకాట స్థావరంపై దాడి చేసి వారి నుంచి రూ.3,440 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

విధులు నిర్వర్తించిన మహిళా కానిస్టేబుళ్లు



సారంగపూర్: బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్ష చేస్తున్న మహిళా కానిస్టేబుల్

సారంగపూర్: నారీశక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో మహిళా కానిస్టేబుళ్లు మంగళవారం విధులు నిర్వర్తించారు. అనసూయ, గిరిజ అనే మహిళా కానిస్టేబుళ్లు వాహనాలను తనిఖీ చేశారు. డయల్ 100 విధులతోపాటు వాహనదారుల ధ్రువపత్రాలను పరిశీలించారు. ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై వసంత్, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది ఉన్నారు.

దిలావర్‌పూర్: నారీశక్తి కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రం సమీపంలో నిర్మల్–భైంసా రహదారిపై దిలావర్‌పూర్ పోలీసులు మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్‌తో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేసి పలువురిపై కేసులు నమోదు చేశారు. ఎస్సై సందీప్ తదితరులున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించొద్దు

నర్సాపూర్(జి): బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయికిరణ్ తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని.. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల్లో మద్యం తాగి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి

లోకేశ్వరం: వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలంలోని మహిళా రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి గిరిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీవారికి 50 శా తం, మిగతా వారికి 40 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, పట్టా పాసుపుస్తకం, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రెండు ఫొటోలను వ్యవసాయశాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

పెంబి: సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో నవీన్ ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు మండలంలోని రైతువేదికలో సంప్రదించాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

నానో యూరియాతో భూమి సారవంతం

కుంటాల: నానో యూరియా వినియోగంతో భూమి సారవంతంగా మారుతుందని అగ్రానమి శాస్త్రవేత్త జయశంకర్ స్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ బాలాజీ నాయక్ సూచించారు. మంగళవారం కుంటాల రైతువేదికలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఏవో విక్రమ్,ఏఈవోలు గణేష్, శ్రీనివాస్,హర్షిత,చైతన్య పాల్గొన్నారు

డ్రెయినేజీ పనులు పరిశీలన

ముధోల్: మండలకేంద్రంలోని సాయిమాధవ్ నగర్ కాలనీలో చేపట్టిన డ్రెయినేజీలను మంగళవారం పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. ఆయన వెంట డీఈ కమలాకర్, సతీశ్‌రెడ్డి తదితరులున్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కుంటాల: మండలంలోని కల్లూరు వాసవి ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ గౌన్లు వేసి ఉన్నతవిద్య చదివిన మాదిరిగానే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కరస్పాండెంట్ జానకీరామ్, ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీల అందజేత

ముధోల్: మండల కేంద్రంలో పశుపతినాథ్ ఆలయం నుంచి ప్రధాన రోడ్డు వరకు రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం కోసం రూ.15లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని మంగళవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రావుల గంగారెడ్డి.. గ్రామస్తులకు అందజేశారు. నిధుల విడుదలకు సహకరించినందుకు నారాయణ్‌రావుపటేల్, సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెజ్జంకి ముత్యంరెడ్డి, పోతన్నయాదవ్, నజీమ్, నాగేశ్, దశరథ్ పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

కడెం: పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్రె నరేశ్, శనిగారపు రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో అరుణకు వినతిపత్రం అందజేశారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి, కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఆ సంఘం నాయకులు తదితరులున్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

ఖానాపూర్: పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలోని శ్రీ మద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచముఖి హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, ధ్వజారోహణం చేశారం. అనంతరం మహాభిక్ష ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కామోజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అజయ్, కోశాధికారి జగన్, సభ్యులు తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం

మామడ: మండలంలోని వాస్తపూర్ గ్రామంలో 95 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో మంగళవారం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇళ్ల స్థలాలు, నిర్మాణాలను ఎంపీడీఓ సుశీల్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ షరీఫ్ పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి ఉన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులతో టెలీ కాన్ఫరెన్స్

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులతో ఎంపీడీవో సురేశ్ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో 560 దరఖాస్తులు రాగా వాటిని పరిష్కరించేందుకు ఐదుగురు పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుమయ్యద్ తస్కీమ్, నాగ చంద్ర భూషణ్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం మండలం రాయపూర్‌కాండ్లీ సమీపంలో..



మొహాళ గ్రామం వద్ద..



లోకేశ్వరం సమీపంలో..



ప్రమాదకరంగా పంటకుప్పలు

లోకేశ్వరం: పంట కుప్పలే సగానికి పైగా రోడ్డును ఆక్రమిస్తుండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. లోకేశ్వరం మండలంలోని గ్రామాల్లో రైతులు రోడ్లపైనే మక్కకంకులు, మక్కలు ఆరబెడుతున్నారు. దగ్గరకు వచ్చేసరికి కన్పించక వాహనదారులు కుప్పలను ఢీకొట్టి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై పంట కుప్పలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.